

# పెళ్ళి ప్రయాసం

"ప్రియ మిత్రుడు శేఖరానికి—

రాబోడు సూర్యం చేయు విన్నపములు యేమనగా, మా నాన్న, అమ్మ, బంధువులు, స్నేహితులు అంతా యేకుమ్మడిగా కలిసి యీనెల 14వ తారీఖు శుక్రవారం నా పెళ్లి చేయ నిశ్చయించుకున్నారు. మన మిత్రబృందం చేసిన చట్టంలో నాల్గవ క్లాజు ప్రకారం నేను అందరికీ (అంటే రాజిగాడు, చంద్రిగాడు వగైరా) పది రోజులు ముందుగానే తెలియజేస్తూ, నీకు కూడా యీ వుత్తరం వ్రాస్తున్నాను. కావున తాము సకుటుంబ బంధుమిత్ర పరివారంగా వివాహమునకు విచ్చేయ ప్రార్థన.

ఆఫీసరు సెలవు యివ్వలేదని యేడుపు మొహం పెట్టక తప్పకుండా రా! లేకపోతే నా పక్కన సమాధానం చెప్పేవాళ్లుండరు. ఒంటరివాడి నయిపోతాను. పెళ్లికూతురికి పాతికమంది పైగా ప్రాణస్నేహితు లున్నారని, వారి ప్రభావం చాలచాల వుంటుందని పారాహుషా రంటూ వార్తలు వచ్చాయి. అన్నట్లు ప్రసాదరావు నీకు తెలుసుగా. బాగా పరిచయం లేకపోయినా కొంచెంగానైనా గుర్తుండి వుంటాడు. వాడి పింతండ్రి కూతురే! మరి యెప్పుడొస్తావో! నీ మీద ప్రాణాలు నిలుపుకుని వున్నాను.

ఇట్లు,

కొద్దిరోజుల్లో పరాయివాడు
కాబోతున్న నీవాడు—
సూర్యం."

ప్రాణమిత్రుడు పరిణయం ఆడబోతున్నాడంటే శేఖరానికి సంతోషంతోపాటు విచారంగూడా ముంచుకొచ్చింది. సరిగ్గా యిన్స్పెక్షన్ రోజులు! ఒకరోజా! రెండు రోజులా? పదిరోజులు! ప్రాణం పోతోం దన్నా సెలవుయివ్వరు. సెలవు అంటూ వస్తేవింటూనే మండి పడతాడు ఆయన! అసలు పేరే హనుమంతరావు. యేం చెయ్యటం. సరిగ్గా వీడి పెళ్లి కూడా యిప్పుడే రావాలి? పోనీ యే ప్రాణంపోయే జబ్బొ వచ్చిందని వంక పెడ్తే! అబ్బే! డాక్టర్ని తీసుకుని యింటికి రాడూ? దొరకక్క దొరకక్క దొరికిన వుద్యోగం! అనుకోకుండా వచ్చింది. అందరూ అదృష్టవంతుడివి అంటూ యెట్లా పొగిడారు! అయినా తను పాతవాడుకూడ గాదయ్యె, చేరి ఆరునెలలు నిండాయి. అంతేగా! మరేం చెయ్యటం! రెండు చేతులు జేబులోకి పోనిచ్చుకుని ఆలోచిస్తూ కూర్చుండి పోయాడు శేఖరం. రాజు యెవరో చెప్పా పెట్టాకుండా వాళ్ల నాన్న కిష్టంలేక అమ్మాయిని రహస్యంగా రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాడు. చంద్రం పెళ్లి పొట్లాటల్లో కొట్లాటల్లో అసలు అవ్వారునుంచి బయట బడ్డేచాలురా భగవంతుడా అన్నట్లు అంతంత మాత్రంగా అయింది. ప్రభాకరం పెళ్లి వాళ్ల బామ్మ చచ్చిపోతోంది. అంటే ఆదరాబాదరా అయింది. ఇహ యెటొచ్చి సూర్యం పెళ్లేగా కాస్త నిదానంగా అవుతోంది! సూర్యం పెళ్లికూడ అయితే యిహ తను మిగులాడు. అయినా తన పెళ్లికి తనకేం సరదా వుంటుంది? ఉన్నా ఆసరదా వేరు. ప్రతిసారి అంతా కలిసి, యెంతో సరదాగా పెళ్లికొడుకు స్నేహితులం అంటూ యెంతో హడావుడి చేయాలని, తను చిలిపి చేష్టలతో పెడపెళ్లి వారిని అట్టుడికించినట్లు వుడికించాలని యెన్నో ప్లానులు వేసుకోవటం, అవి మొదట్లోనే బెడిసికొట్టడం జరిగిపోతోంది. ఈసారి అలాగయ్యే సూచనలు కన్పించటం లేదని సంతోషిస్తుంటే, మధ్య తనకీ బెడద యేమిటి? ప్రభాకరం లెక్చరర్. కాబట్టి ఎన్ని సెలవులు! చంద్రం ఆఫీసరు యెంతో మంచివాడు. ఇహ రాజుసంగతి చెప్పనే అక్కర్లేదు. ఆ కంపెనీకి వాడే మేనేజరు. అందరికీ బాగానే వుంది. అంతా వుంటారు. ఈ తిప్పలన్నీ తనకే! యేమయినా సరే, అడగాలి. నా వుద్యోగం పోతేపోతుంది ఇలాంటివి సవాలక్ష! కాని సూర్యం పెళ్ళి జీవితంలో ఒక్కసారేగా వచ్చేది. దృఢ నిశ్చయం చేసుకున్నాడు శేఖరం

మర్నాడు ఆఫీసులో ఆరుగంటలు దాటినా, అంతా వెళ్ళిపోయినా, యేవో కాగితాలు చూస్తున్న నెపంతో వుండిపోయాడు శేఖరం అంతా పూరిగా వెళ్లిపోయారని తెలుసుకున్న తర్వాత కాగితాలు డ్రాయరు సొరుగులోకి తోసివేసి నిలబడాడు. కాలర్ సవరించుకుని ఆయనముందు యెలా నిలబడాలో, యేవినయంగా తను వచ్చినపని చెప్పాలో యిన్స్పెక్షన్ రోజుల్లో సెలవేమిటయ్యా అని తిట్టుంటే సహించి, మొహం యెంత ప్రశాంతంగా పెట్టాలో, అన్నీ మళ్ళీ ఒకసారి సీరియల్ వారీగా రిహార్సల్ చేసుకుని మెల్లిగా ఆఫీసరుగారి గదితలుపుతోసాడు. శివశివా! ఈ మంజులతా దేవికూడ యిక్కడే వుండాలి! అడుగులో నే కంపపాడా. అయినా అడుగుముందుకు వేసిం



# యద్దనపూడి సులోచనారాణి

తర్వాత వెనక్కు తీసుకుంటానబోతే దిగాలవు తగదు. లేనిగానే లోపలకు నడిచాడు శేఖరం సాయంత్రం పూట అప్పుడప్పుడు అటు వైపుగా షికారుకు వస్తూ, వచ్చినప్పుడు కాసేపు తండ్రి దగ్గర కూర్చుని పోవటం మంజులతకి అలవాటు. ఆవిడ ఈ గదిలోంచి వెళ్ళి పోకూడదూ అనుకున్నాడు శేఖరం. ఆవిడ వుండగా చెప్పటానికి యేంభయం లేదు గాని, తను చెప్పిందివిని ఆయన మండిపడి మొహం వాచేట్లు తిట్టుంటే, ఆవిడ పక్కకు తిరిగి ముసిముసి నవ్వులు నవ్వుకుంటుందేమో! పోనీ వుండటమే మంచిదేమో! ఎంతయినా ఆడపిల్ల ముందు ఆయన తిట్టాడా! కానీమాద్దాం. చెప్పటానికి ఉపక్రమిస్తున్నట్లుగా శేఖరం గొంతు సవరించుకున్నాడు. ముఖ్యమైన కాగితాల్లో మునిగి తేలుతున్న హనుమంతరావుగారు కళ్ళు పైగంటుకే యెత్తి గుర్తుపటానన్నట్టు ఆలోచించి మళ్ళా దించేసుకున్నారు. వచ్చినవాడు మెదలకుండా వూరుకోవటం చూచి,

"యేమిటోయ్!" అన్నారు.

ఉలిక్కిపడ్డ శేఖరం మరోసారి గట్టిగా గొంతు సవరించుకున్నాడు. పాపం! సమయానికే పచ్చివెలక్కాయ అన్నట్లు జీర పోవాలా గొంతుక!

"నిన్నే! "త్వరగా చెప్పు నాకు చాలా పనుంది అన్నట్లుంది ఆయన స్వరం.

"సరండీ! యేం లేదు. అహ—ఓ పది రోజులూ, సెలవు. పెళ్ళండీ! లేకపోతే అసలు అడగక పేపోదును—" ఎంతయినా అలా కన్నార్పకుండా చూసే అమ్మాయిలు ముందు అంగులో హనుమంతరావుగారి లాంటి వారితో మాట్లాడటం, చాలా కష్టం, అనుకున్నాడు శేఖర్.

"పెళ్ళా! యెవ్వరితోయ్! మాటమాత్రం చెప్పలేదేం? యెప్పుడు?"

చూస్తున్న కాగితాలు వదిలేసి ఆశ్చర్యంగా తలెత్తారు హనుమంతరావుగారు. శేఖరానికి యేం జవాబు చెప్పాలో తోచలేదు.

"మరి శుభలేఖ లేవీ?" మళ్ళా పనిలోకి చూస్తూ అన్నారాయన.

'ఇదేమిటి, సెలవు పేరు వినగానే తిట్టిపోస్తారు అనుకుంటే, శుభలేఖలు అంటాడేంటు? అయినా తన స్నేహితుడి పెళ్ళికి వీళ్ళకి శుభలేఖ లేమిటి మన్య!' అయోమయంగా చూస్తున్నాడు.

"ఊ! అయితే గుట్టుచప్పుడు కాకుండా చేసుకు వూరుకుందామనా? బలేవాడివి. ఇంతకీ పెళ్ళెప్పుడో చెప్పనే లేదు."

నిలువుగుడ్లేసుకుని చూస్తున్న శేఖరం కొంచంగా తెప్పరిల్లి "పెళ్ళంటే. 14 వ తారీఖు" అన్నాడు.

"అయితే పది రోజులు సెలవు కావాలంటావు ఇన్‌స్పెక్షన్ రోజులు గదా! ఇప్పుడేం పెళ్ళోయ్! సెలవు యివ్వనంటా ననుకో అప్పుడు నన్నంటవూ ఎంత తిట్టారు? 'మాకు కర్కోటకుడు! పెళ్ళి చేసుకుంటున్నాను అంటే సెలవు యివ్వలేదు' అంటారు. అయినా యెంత నీ పెళ్ళి అయినే మాత్రం పదిరోజులెందుకూ"

"అదేమిటి సార్! పెళ్ళి..." నాది కాదని చెప్పబోతున్నాడు శేఖరం.

"అదేనయ్యా! పెళ్ళి నీదే! నాది కాదు లే! కాని పదిరోజులెందుకూ అంటాను. ఆ వేళకు వెళ్తే సరిపోదూ! పెళ్ళికొడుక్కి యేమంత పనుంది! ఆ మూడుముళ్ళు వేయటమే గా! యేమంటావు. అఁ మర్చిపోయాను. ఇంతకీ కట్నం యెంత—గుంజావు! ఆ కూజాలో కాసిని మంచినీళ్ళు యిలా అందుకోమ్మా!" ఆయన తీరే అంత! కాగితాలు చూస్తూనే మాట్లాడేస్తారు. గంటలు తరబడి మాట్లాడుతూనే లెక్కలు వెయ్యటం ఆయనకు అభ్యాసం.

"నిన్నే మాట్లాడవేం? యెన్ని వేలు?" త్రాగేసిన మంచినీళ్ళ గ్లాసు టేబిల్ మీద పెట్టూ అడిగారు.

"కట్నం యేం లేదండీ!" బుర్ర గోక్కుంటూ జవాబు యిచ్చాడు శేఖరం.

"అదేం. లేకపోవటం యేమిటి? ఇంత చదువుకున్నవాడివి, ఇంతమంచి వుద్యోగం చేసుకుంటూ అన్నింటికీ మించి ఆడవాళ్ళు అలా నిలబడిపోయి చూసే అందంగలవాడివి."

అంతవరకూ రెప్పవేయకుండా శేఖరం మొహంలో చూస్తున్న మంజా గబుక్కున చూపు మరల్చుకుని కిటికీవైపు తిరిగింది.

యేం లేదండీ! నాకయితే తీసుకోవాలనే వుంది కాని..."

"కాని..."

ఈమధ్య ఆబిల్ పాసయింది కదండీ!" సిగ్గుపడుతున్నట్లు చెప్పాడు శేఖరం. బిగ్గరగా నవ్వేశారు హనుమంతరావుగారు. వచ్చే నవ్వు పైటకొంగులో దాచేసుకుంది మంజులత.

"మరి ఆఫీసులో యింతవరకు యెవరికీ చెప్పలేదన్నమాట. చెప్పకపోతే యెలాగూ! నువ్వు పదిరోజులు సెలవు కావాలంటున్నావు మరి ఆపనంతా వాళ్ళందరికీ పంచి చేయించాలి. నామాటవిని శుభలేఖలు యివ్వక

మగువలకు
ఒక మాట!



అయిదుయేండ్లయినా అరువది యేండ్లయినా మీవెంట్రుకలు నల్లగా, ఒత్తుగా నిగనిగలాడుచుండగలవు. ఏవయసులోనైనా వెంట్రుకలు రాలకుండుటకు, నెరియకుండుటకు ఒకేఒక సాధనం-కేశవర్ధని, అందుచేత నేటినుండే "కేశవర్ధని" వాడుటకు మొదలుపెట్టండి.

కేశవర్ధని షాంపూ

వెంట్రుకలను శుభ్రముగా, సువాసనగా నుంచును.

అంజన్ (కాటుక)

కంటికి కాంతి, చలువ, అందము యిచ్చును.

కేశవర్ధని ప్రాడక్ట్సున్

క్రాస్‌కట్ రోడ్ :: కోయంబత్తూరు





సుఖజీవిత సేవ

భారత "సిద్ధవైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మేల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలకు పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు,

5/22, మేల్‌మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.


# పెళ్లి ప్రయాణం

పోతే పోనిగాని వాళ్లింపరి మొహాన కాసిని కాఫీనీళ్లు పోయించి మరీ వెళ్లు. యేం, విని పిస్తోందా. దానికి లోభిస్తే నువ్వసలు పెళ్లి ప్రయాణమే మానుకోవాల్సి వస్తుంది.

శేఖరం హృదయం యెగిరి గంతేసింది. అనూంతం ఒక్కసారి హనుమంతరావుగారిని గట్టిగా కౌగలించేసుకుందామన్నంత ఆనందం కల్గింది. మర్నాడు సాయంత్రం తోటివారంతా శేఖరంచుట్టూ యీగల్లా ముసిరారు.

"అదేమిటోయ్! మాట మాత్రం చెప్ప లేగు." ఒకరు.

"పిలిస్తే పరుగెత్తుకొస్తామని భయపడ్డావేమో!" మరొకరు.

"యెంత పెట్టివాడివి. నువ్వుపిలుస్తే మటుకు రమ్మనమని మాయెత్తుధనం పోస్తేమటుకు- మాకు సెలవు దొరుకుతుందా, మేంవస్తాగా! ఈ ఆఫీసులో యీరోజుల్లో యిద్దరికే సెలవు దొరికేది. ఒకటి పెళ్లిచేసుకోబోతున్న నీలాటివాడికి, రెండు పరమేశంలాగ యీ లోకంమీద విసిగి వైకుంఠయాత్ర కట్టిన వాళ్ళకి."

"అయినా-దాచుకుంటే యిదేమయినా దాగేదికనుకనా! రేపు భార్యను తెచ్చుకుంటే యిల్లుకోసం అయినా చెప్పవూ! పిల్లలుపుడ్తే చెప్పవూ!"

అయితే మనగురవయ్య హోటల్‌కి ఒక ఖాతా తగ్గిపోతోందన్న మాట."

"ఇంతకి పెళ్లానెప్పుడు తెచ్చుకుంటావు బాబూ!"

ఇలాటి ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరయిన శేఖరానికి సమాధానాలు చెప్పలేక నానాఅవస్థా అయింది.

ఎంతలేదన్నా టపారీ పేకమీద పాలికకి పెచిలుకే వదిలాయి శేఖరానికి. ఏం చేస్తాడు. ఆపదసమయంలో ఆపద్బాంధవుడిలా దొరికినమార్గం! కాంటే అసలు ప్రయాణమే మానుకోవాల్సి వస్తుంది. పోతే పోయింది వెధవ డబ్బు. అవసరానికి కావాలని తీసుకుని యెంతమందిని యెగ్గొట్టలేదు. అందులో యిదొకటి. ముగ్గురు నలుగురుమాత్రం పూరికేవస్తే బాగుండదని యేవో తోచిన బహుమానాలు పట్టుకొచ్చారు.

"అబ్బే! యిప్పుడెందుకూ అవన్నీ! యీరోజుల్లో పీటలమీద పెళ్ళిళ్ళు యెన్నో తప్పిపోతున్నాయి. మూడుముళ్ళలో రెండుముళ్లుపడినా నమ్మకంలేదు. అతను భార్యాసమేతంగా వచ్చి గృహప్రవేశం అవుతాడుగా! అప్పుడుగాని" అన్నాడో మాటకారి, వుహ్మచాలాబాగుంది అని మరోసారి పెట్టించుకుంటూ.

"పీటలమీద పెళ్ళిళ్ళు జరిగేదాకా నమ్మకంలేదన్న మహానుభావుడివి మరి పార్టీకి

రావటం మానెయ్యకపోయావ్! అప్పుడే పుచ్చుకునేవాడివిగా! పైగా బాగుందంటూ అడిగి మరీ తింటున్నావే!" అన్నాడు యెప్పుడూ మాటకొరి మాటల్ని ఖండించే అలవాటుగల వ్యతిరేకవాది.

"అయినా అతను శుభమా అని పెళ్ళికెడ్తూ మనకు ఫలహారాలు పెడితుంటే యేమిటా మాటలు!" యెవరో కోపంగా అన్నారు

"ఫర్వాలేదండీ!" యెలాగూ తన పెళ్ళి కాదు కాబట్టి సర్దేస్తున్నట్లు అన్నాడు శేఖరం.

ఒకటి రెండురోజులు సెలవు దొరకటం బ్రహ్మాండం అనుకున్న శేఖరానికి అనుకోకుండా హనుమంతరావుగారి ధర్మమా అని పదిరోజులు దొరికింది నడుస్తుంటే కాళ్ళు సంతోషంతో తేలిపోతున్నాయి సూర్యం వుత్తరం అందినరాత్రే జవాబు వ్రాశాడు. అందులో, తనకి యిన్‌స్పెక్షన్ రోజులని, రెండురోజులముందు వచ్చినా చెప్పుకోవాల్సిన సంగతేనని వ్రాశాడు. పాపం, సూర్యం తనువస్తున్నానని అనుకోడు. అనుకోకుండా తను దిగబడేసరికి వాడెంత సంతోషిస్తాడో.

ఆ రాత్రంటికే బయలుదేరుతున్న శేఖరం వుల్లాసంగా యీలపాట పాడుకుంటూ బెడ్డింగ్ సర్దుకుంటున్నాడు. పిచ్చివాళ్ళు! నిజంగా తన పెళ్ళే నమ్మేస్తున్నారు. అమాయకులు కాకపోతే నిజంగా తన పెళ్ళే అయితే తను శుభలేఖలివ్వడూ! ఏమిట్లో అనుకున్నాడు గాని ఈ హనుమంతరావుగారు కూడా అమాయకుల్లాగానే వున్నారు. ఇంకొంత పిచ్చివాళ్ళు తన పెళ్ళికి బహుమానాలుగూడా తెచ్చారు. పోనీ అదీ ఒకందుకు మంచిదే! సూర్యానికి ప్రత్యేకం తను బహుమతులు కొనక్కర్లేదు. ఇవి చదివించేస్తే సరిపోతుంది. అందులో ఆ అగరొత్తులు గుచ్చుకునే వెండిపూలగుత్తి యెంతముద్దుగా వుంది. అది చూసి సూర్యంభార్య తప్పకుండా ముచ్చటపడుతుంది. సూర్యంకూడా సంతోషిస్తాడు. ఇంతకీ తిరిగివచ్చిన తర్వాత వీళ్ళందరికీ యేమని జవాబు చెప్పడం? ఆ! సింగినాదం! వాడెవడో ముందుగానే మార్గం చూపించాడు. పెళ్ళి తప్పిపోయిందని చెప్తే సరి! పాపం. లేపారికి వూరకే వచ్చిన వాళ్ళకి ఫర్వాలేదు గాని, బహుమానాలు తెచ్చినవాళ్ళుమటుకు యేదో వుమోహాలు పెట్టరేమో! ఏదయినా గాని మొత్తానికి యీ పెళ్ళిప్రయాణం చాలా వింతగా, హుషారుగా వుంది. ఈసారి నిజంగా పెళ్ళయి సెలవ దొరికితే! అంతగా అయితే అప్పుడు అసలుసంగతి చెప్పెయ్యొచ్చు అయినా యిప్పుడు మనకోసం కాచుకూర్చున్న వధూమణి యెక్కడుంది గనుక! నవ్వుకుంటున్న శేఖరం రాజయ్య కంఠం విన్పించటంతో వులిక్కిపడి యీ లోకంలోకి వచ్చాడు.

"బాబూ! అయ్యగారు తమర్ని అర్జంటుగా ఒక్కసారి వచ్చి వెళ్ళమంటున్నారు. మీరు గనక ఆలస్యంచేస్తే ఆకేవస్తారంట!" చెప్తూనే రాజయ్య వెళ్ళిపోయాడు. అయింది! అంతా అయిపోయింది! హనుమంతరావుగారు అసలుసంగతి తెలుసుకున్నారులా వుంది. ఇప్పుడేం చెయ్యటం. చల్లబడ్డ కాళ్ళతో శేఖరం బెడ్డింగ్ మీద చతికిలపడ్డాడు. తనకసలు బుద్ధిలేదు పొద్దున బండీ కెందుకుపోలేదు. వెధవబటలు... ఆ వూళ్ళో కొనకూడదూ! లేకపోతే వుత్తడబ్బు చదివిస్తేపోదు! యిప్పుడు మొదటికే మోసం వచ్చింది. ఆయనెంత మండిపడుతున్నాడో! మండిపడ్తే పడ్డాడు. తనసలు తిట్లు తినటానికి యెప్పట్నుంచో సిద్ధంగా వున్నాడుగా! ఇప్పుడు ఆ సెలవు కాస్త రద్దుచేస్తే! పొద్దున వెళ్ళిపోనందుకు తనని తను తిట్టుకుంటూ. బట్టలు వేసుకుని, తప్పని సరిగా హనుమంతరావుగారి యింటికి బయలుదేరాడు. ఎన్ని చిందులు తొక్కుతున్నాడో! చేతిరుమాలతో చెమట తుడుచుకుంటూ హాల్లో అడుగుపెట్టాడు. హనుమంతరావుగారు సింహంలా గర్జిస్తూ, హాల్లో అటుయిటూ పచార్లు చేయటంలేదు, సరిగదా, మెత్తటి సోఫాలో కూర్చుని శేఖరాన్ని చూడగానే చూస్తున్న పేపరు పక్కకు పెట్టి సాదరంగా చిరునవ్వుతో 'రావోయ్! రా! నవ్వీరాత్రి బండీకి వెళ్తున్నావుగదూ!' అన్నారు. హమ్మయ్య! ఒక్కసారి గుండెల నిండా గాలి పీల్చుకున్నాడు శేఖరం.

"ఇదుగో యెవరక్కడ? రాజయ్యా! కింభుని రెండుకప్పుల కాఫీ పంపించమని చెప్పు. ఆ! యేంలేదు నీ ప్రయాణం యీ రాత్రికేగదూ?" అడిగాడు.

"ఊ!" యేమిటీ విశేషం అన్నట్లు చూశాడు శేఖరం.

"ఆ! యేంలేదు– అమ్మాయేమో బందరు వెళ్ళాలని ప్రయాణం అవుతోంది. ఇవాళ బయలుదేరదామనుకుని సీట్లుగూడ రిజర్వ్ చేయించాను. నేను వెళ్ళటానికి తీరుబడిలేదు. నువ్వు చూస్తూనే వున్నావుగా. కాగితాలు యింటికూడా తెచ్చి రాత్రి పన్నెండు దాకా కూర్చుని చూసినా అవటంలేదు. అమ్మాయేమో తప్పనిసరిగా వెళ్ళాలని పట్టుపట్టింది."

కళ్ళజోడుతీసి పైవుత్తరీయంతో తుడుచుకున్నారాయన. అసలు సంగతేమిటో త్వరగా తేలితే బాగుండు ననుకుంటున్నాడు శేఖరం.

"ఇక్కడనుంచి త్రూగా ఒక ట్రెయిన్ అయితే బాధలేదు మధ్య బెజవాడలో మారాలి. మంజుకి ఆ లెక్క అసలు తెలియనే తెలీదు. మా వాళ్ళంతా సాధారణంగా పెద్దవాడిని కాబట్టి నాదగ్గరకే వస్తుంటారు. నేనువెళ్ళటం తక్కువ. అయినా నంజా మాట అటుంచి, ముందు ఆ బెజవాడ ప్లాట్‌ఫారాలు చూస్తేనే నాకే భయం. ఏ దిక్కుడో, యేలైనుమీదకి యేబండీ వస్తుందో, యేది యెటుపోతుందో అయోమయం. ఎవర్నయినా అడిగితే చెప్తారనుకో: అయినా ఆ మహాసముద్రంలో యెవరికియెవరు? అందులో రాత్రిపూట–ఇంతకీ చెప్పొచ్చేదేమంటే. అసలు అమ్మాయితోబాటు– రాజయ్యని గూడ పంపిద్దామని రెండుసీట్లు రిజర్వ్ చేశాను. రాజయ్య కూతురికేమో జ్వరంగా వుందట. వొంట్లో బాగాలేదని తీరా బయలుదేరబోతుంటే యివాళ చెప్పాడు. అమ్మాయి ఫర్వాలేదు ఒక్కదాన్నీ వెళ్తానంటోంది. ఎంతయినా రాత్రిపూట ఆడపిల్ల నొక్కదాన్ని, అందులో మొదటితరగతిలో నాకిష్టంలేదు...."

వింటున్న శేఖరం జేబురుమాలతో విసురుకుంటూ హాల్లోవున్న ఫోటోలవంక చూస్తున్నాడు. ఆడవాళ్ళతో ప్రయాణం అతనికి అంతగా అలవాటు లేదు. రెండుసార్లు గాబోలు పెత్తండ్రి తనపెద్దకోడల్ని తీసుకురమ్మంటే కాదనలేక వెళ్ళాడు. అబ్బ! అప్పుడుపడ్డ అవస్థ అంతా యింతా గాదు– ఆవిడ తెచ్చినసామానులు సరిగావున్నాయో లేదో రైలుఆగిన ప్రతిచోటా లెక్క చూడ

### జాతకాలక్షేపం

రామూ, సోమూ ఒక జోస్యుడి దగ్గరకెళ్ళారు. వాళ్ళు కడుబీదలు. నిరుద్యోగంతో బాధపడుతున్నారు. ఇద్దరి జాతకాలూ చూసి జోస్యుడిలా అన్నాడు.

"మీ యిద్దరిలో ఒకరికి వాహనయోగం, మరొకరికి మహారాజుల నైనా నిలువమని చెప్పే మహాయోగం ఉంది. మీరు నిరుపేదలై కూడా ఈ మహాయోగాలు అనుభవిస్తారు."

అందుకు అనుగుణంగా కొద్దికాలంలో రామూకు కారుడ్రైవరు ఉద్యోగం, సోమూకు ట్రాఫిక్ పోలీసు ఉద్యోగం దొరికినయ్.

# ★ పెళ్ళిప్రయాణం ★

ము నేది. అదేమయినా కొస్తా కూస్తా! ఇద్దరు కూలివాళ్ళు మోయగా, తను ఆ చేత్తో యీ చేత్తో మోయగలిగినన్నీ, పట్టినన్నీ పుచ్చుకోగా యింకా మిగిలేవి. పైగా మూడు రైళ్ళు మారటం, బోలెడంత రద్దీ, మూడో తరగతి. వద్దురా బాబూ, భగవంతుడా! ఆ అవస్థ పగవాళ్ళకికూడా వద్దు. ప్రతి స్టేషన్లో సామాన్లు లెక్క పెట్టవలసిందే! అవును మరి దిగుతూ యెక్కుతూ యెవడన్నా ఒకటి చంకన పెట్టుకుపోయినా కనుక్కోలేం. ప్రతిసారి తను సామాన్లు లెక్క పెట్టుకోటంచూచి ఆ పెట్టెలో వాళ్లు ఒకటే నవ్వు. అయినా మంజు చదువుకున్న పిల్ల! రైళ్లల్లో యెలా కష్టంగా ప్రయాణం చేయాలో నేర్చుకోకుండా వుంటుందా!

యేమిటేది అల్లా ఆలోచిస్తున్నావు. పైగా మరొకటి—నువ్వు వేరే టికెట్ కొనక్కర్లేదు. నీకు ఒక ఖర్చు కలిసివచ్చినట్లు అవుతుంది."

"అబ్బే! లేదండీ! నేను కొనుక్కుంటాను." ఇలాంటి మొహమాటాలకి చాలా దూరంలో వుండాలని శేఖరం అనుభవంతో నేర్చుకున్నాడు.

"అబ్బ! నువ్వు కొనుక్కోలేవని కాదోయ్. ఎంత పెళ్ళికొడుకువైతే మాత్రం—ఖర్చుండదూ! మరొకటి! నువ్వు అమ్మాయిని బందరు ట్రెయిన్ యెక్కిస్తే చాలు—అక్కడ స్టేషన్కి మావాళ్ళు వస్తారు. అదుగో! కాఫీ తెచ్చాడు తీసుకో!"

ఇష్టం లేకపోయినా మంజులతో తప్పనిసరిగా ప్రయాణం చేయవలసి వచ్చినందుకు విసుక్కుంటూ, ఉదయం వెళ్లిపోనందుకు తిన్ని తను తిట్టుకుంటూ శేఖరం కాఫీ కప్పు చేతిలోకి తీసుకున్నాడు.

* * *

"మెనీ థ్యాంక్స్!" అంది మంజు కృతజ్ఞతాపూర్వకంగా శేఖర్ కళ్లలోకి చూస్తూ. బెజవాడలో యిద్దరూ దిగారు. మంజులతని బందరు పోయే బండీ ఎక్కించాడు శేఖరం. ఎంతో విసుగ్గా, చిరాకుగా వుంటుందనుకున్న ప్రయాణం ఆనందంగా, మధురంగా యిట్టే గడిచిపోయిందనిపించింది.

"ఈ జనం, యీ గోల చూస్తుంటే నిజంగానే భయంవేస్తోంది" అంది మంజు స్టేషన్లో సందడి గమనిస్తూ.

పెద్ద పెద్ద కళ్లతో ప్రతివాళ్లవైపు నిస్సంకోచంగా చూసే మంజులత దూరంనుంచి చూస్తే అమాయకురాలిగా, ముద్దరాలిలా కన్పిస్తుంది, కాని యింత మాటకారి అనిపించదు అనుకున్నాడు శేఖరం.

"చక్కటివాడే గాదు, మంచివాడు గూడాను. ఎవరో ఆ కాబోయే అదృష్టవంతురాలు," అనుకుంది మంజు కిటికీలోనుంచి పరధ్యాసగా బైటకు చూస్తున్న శేఖరాన్ని గమనిస్తూ. తెల్లటిబట్టల్లో, మెడచుట్టూ నల్లటిమఫ్లర్తో చెదిరిపోయిన జుట్టుతో ప్రయాణపు బడలికవలన అలసినకళ్లతో వున్న శేఖరాన్ని రెప్పవేయకుండా చూడాలనిపిస్తోంది.

రైలు కదలటానికి సూచనగా గంట విన్పించింది. ఉలిక్కిపడ్డ శేఖరం కంపార్ట్మెంట్లోనుంచి గబగబా దిగబోతున్నాడు. ఇంతలో మంజు గబగబా పెట్టె తెరిచి పైనున్న ఒక వెండి పౌఫ్ బాక్స్ తీసియిస్తూ "ఇదుగో, యిది తీసుకోండి. మీకిచ్చేందుకు నాదగ్గర యేంలేదు. ఇది మీ శ్రీమతికి. తప్పనిసరిగా యిటువెళ్లాల్సి వచ్చింది కాని, లేకపోతే పిలవకపోయినా వద్దన్నా మీ పెళ్ళికి వచ్చేదాన్ని." తెల్లబోయి చూస్తున్న శేఖరంచేతిలో పౌఫ్ బాక్స్ పెడ్తూ "రైలు కదలబోతోందల్లేవుంది. ఇక మీరు దిగండి," అంది. 'నా పెళ్లంటూ జరిగితే పిలవనంగాదు, బలవంతంగా వెంట పెట్టుకుని లాక్కుపోతాను' నాలిక చివరదాకా వచ్చినమాటని బలవంతాన మింగి కదులుతున్న రైల్లోనుంచి చేతిలో పౌఫ్ బాక్సుతో దిగేశాడు.

"జీవితంలో జరిగే సంఘటనల్లో అతి జాగ్రత్తగా జ్ఞాపకం పెట్టుకోవలిసినవాటిలో యీ ప్రయాణం ఒకటి—" అనుకుంది మంజు దూరమైపోతున్న శేఖరాన్ని చూస్తూ.

ఇదేమిటి! హఠాత్తుగా అనుకోకుండా యిలాచేసిందే, మంజులత! ఎంతచక్కటి పేరు! ప్రతిరోజూ వుదయం లేవగానే అంతచక్కటికళ్లు చూసుకునే అదృష్టం యెవరికో!"

వెళ్లిపోతున్న రైలులో దూరంగా అస్పష్టమైపోతున్న మంజునిచూసి నిట్టూర్పు విడిచాడు శేఖరం.

శేఖరం రావటానికి వీలవుతుందో కాదో, అసలు పెళ్ళినాటికైనా వస్తాడో రాడో అని దిగులుపడుతున్న మిత్రబృందం హఠాత్తుగా శేఖరం వచ్చేసరికి అమితానందం పొంది సంభ్రమాశ్చర్యాలతో చుట్టూ మూగారు.

"యేరా! పుత్తిరంలో అట్లా అఘోరించావేం? అయితే అంతా నటనన్నమాట" యెముకలు విరిగేలా శేఖరాన్ని కౌగలించుకున్నాడు సూర్యం.

"అందరూ వచ్చారు. నువ్వొక్కడివే లేవని దిగులెట్టుకుని మేం మూడురోజుల్నుంచి కాఫీఫలహారాలు మానేశామంటే నమ్ము." పేకముక్కలు కలుపుకుంటున్న చంద్రం లేచివస్తూ అన్నాడు.

"నిజంగానే నాకు యిన్స్పెక్షన్ రోజులు - మా ఆఫీసులో యెవరికీ చచ్చే తీరుబడిగూడా లేదంటే నమ్మండి. కాని నేనో ప్లాన్ వేసి, మోసంచేసి పారిపోయి వచ్చాను." తీవిగా అన్నాడు శేఖరం.

"యేమిటేమిటి?" అంతా చుట్టూ మూగారు. శేఖరం జరిగిందంతా చెప్పి 'కావాలంటే చూడండి' అంటూ పెట్లోంచి బహుమానాలు తీసి చూపాడు.

"యెలాగయినా మెరికలాంటివాడివి సుమా!" అన్నాడు భాస్కరం.

"రేపునిజంగా పెళ్లి అవాలి. అబ్బాయిగారి రోగం కుదురుతుంది." నవ్వుతూ అన్నాడు సూర్యం.

శేఖరం కథ విన్న బామ్మగారిబోటివాళ్లు ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

"సూర్యం పెళ్ళికగుర్తోయ్, శేఖరం పెళ్ళి-" స్నేహితులు వేళాకోళం పట్టించారు

"ఔరా! పిదపకాలం, పిదప బుద్ధులూనూ!" కొంతమంది ముక్కుమీద వేళ్ళుంచుకున్నారు.

"ప్చ్! కాలం బాగాలేదు. పిల్లలు మరీ

(44-పేజీ చూడండి)

## నిఘంటువు

ఒక పండితుణ్ణి ఒక సామాన్యుడు 'ఇంత మహత్తరమైన నిఘంటువును ఎలా కూర్చగలిగా"రని అడిగాడు.

"పెళ్లాం సాధింపులు తినే ప్రతివాడు, నిఘంటువు ఘంటాపథంగా వ్రాయగలడు. అందులో రానిమాటలేదు," అని ఆ పండితుడు చెప్పాడు.

* * *

ప్రయాణీకుడు గార్డుతో,
"ఏమండీ ఈ రైలు టైం తప్ప నడుస్తోందా?"

గార్డు: "ముందసలు పట్టాలు తప్పి నడవకుండా వుంటే..."

# ★ పెళ్ళి ప్రయాణం ★

(28వ పేజీ తరువాయి)

తెగించిపోతున్నారు." వేదాంతులు కళ్ళు మూసుకున్నారు.

ఏదయినా శేఖరం కోరికలు ఫలించాయి. అతని నాయకత్వాన మిత్రబృందం కార్యరంగంలోకి వురికింది. పెళ్లంతా తమ చేతుల మీదే జరిగిపోతుందన్నట్టు గోల ప్రారంభించారు. పెళ్ళికొచ్చిన బంధువులు వీళ్ల సందడి చూడ ముచ్చటగా వుందని మెచ్చుకున్నారు. పెళ్ళికి తరలివెళ్ళే రోజు వచ్చింది. పెళ్లికొడుకు స్నేహితులు మరీ కాకిగోల చేస్తున్నారని, ఈ గోల పెళ్లికూతురుగారి వూళ్లో కూడ చేస్తే మనపరువు పోతుందని ఒక పెద్దమనిషి సూర్యం తండ్రిదగ్గర గుసగుసలాడాడు. ఆయన నవ్వి-"పోనీండి, కుర్రాళ్లు. వాళ్ల సరదాకి మనం అడ్డురాకూడదు. అయినా మగపెళ్ళివారిలో ఆమాత్రం చలాకీతనం లేకపోతే యెలా?" వచ్చిన పెద్దమనిషి మొహం పెసరట్టుమాడిపోయినట్టు మాడిపోయింది.

పెళ్లికూతురిది బందరు అనేసరికి శేఖరం పొరపాటు చేశాననుకున్నాడు. మంజులతని అడ్రస్ అడిగివుంచవలసింది. అయినా తనకేం తెలుసు? శుభలేఖలో బందరని లేదుగా! ఇదే సూర్యాన్నడిగితే—అతను జవాబు యిలా ఇచ్చాడు.

"అది మరీ పల్లెటూరురా! రాకపోకలకి సౌఖర్యంలేదు. అందుకని నాన్నగారు బందరులో చేయమన్నారు."

పెళ్ళి రేపనగా ముందురోజు రాత్రే అంతా బందరు చేరుకున్నారు. పెళ్లికొడుక్కంటే, బంధువులకంటే, అసలు వియ్యాలవారికంటే మధ్య ఈ పెళ్ళికొడుకు స్నేహితులకి మర్యాదలు చాలటంలేదు. 'చచ్చిపోతున్నాం పరుగులు పెట్టలేక'— బిగ్గరగానే విసుక్కున్నారు. శేఖరం వాళ్లు ఆ విసుగుడు విన్నారు. వినాలనే వాళ్లన్నారు. తాము వినాలని వాళ్ళు అన్నారు కాబట్టి శేఖరంవాళ్లు నవ్వుకున్నారు. పెళ్ళికొడుకు పక్క అబ్బాయిలెలా తక్కువ లేరో పెళ్ళికూతురు పక్క అమ్మాయిలకికూడ లోటులేదు. పెళ్ళిపెద్దయిన ప్రసాదు సూర్యానికి ముఖ్యస్నేహితుడు. అటుకూడ చుట్టరికం లభించినందుకు పెళ్ళికొడుకు స్నేహితులు పొంగిపోతూ-భుజాలు యెగరేశారు. వీళ్ళని చూస్తున్న అమ్మాయిల బృందం మూతులు ముక్కులు మూడు వంకర్లు తిప్పింది.

ఉదయం పది గంటలకి లగ్నం అయిపోయింది. పురోహితుడు సూర్యాన్ని భార్యని కూర్చోపెట్టి ఇంకా యేమిటో చేస్తున్నాడు. అగ్నిహోత్రం ముందు కూర్చున్న వధూవరులకి చెమటలు కారిపోతున్నాయి. ఇది గమనించిన ఒక స్నేహితురాలు ఒక విసనకఱ్ఱ తీసుకొచ్చి పెళ్లికూతురికి మాత్రం తగిలేటట్లుగా విసరసాగింది. సూర్యం నిస్సహాయంగా తన స్నేహితులవైపు చూచాడు. ప్రభాకరం చటుక్కనలేచి పక్కనున్న ఓ పెద్దమనిషి పైమీద వుత్తరీయం లాక్కొచ్చి సూర్యానికి విసరటం మొదలుపెట్టాడు. మొదట అంతా తెల్లబోయినా అసలు సంగతి గ్రహించి ప్రభాకరాన్ని, ఆ అమ్మాయిని యిద్దర్నీ పక్కకు రమ్మనమని మరో మనిషి చేత యిద్దరికీ గాలి వచ్చేటట్లు విసిరించారు. పెళ్ళంతా సూర్యం కోరికపై రీలుగా ఫోటో తీస్తున్నాడు శేఖరం. ఇంతలో 'పెళ్ళికొడుకు స్నేహితులకి ఆకలవుతోందట. అర్జంటుగా వున్న పళంగా కాఫీ టిఫెన్లు గావాలట' అని విడిదినుంచి కబురొచ్చింది. "యిప్పుడేం కాఫీలు! ఓ చెంపన భోజనాలకి లేవబోతుంటే" యెవరో బుగ్గన వేలుంచుకున్నారు.

"మగపెళ్ళివారు కదటమ్మా!, గొణాతి వాలు." తాటాకు విసనకఱ్ఱతో గబగబా విసురుకుంటున్న ఒక స్థూలకాయం చెమట తుడుచుకుంటూ అంది. అంతవరకూ వధూవరులదగ్గర కూర్చుని చూస్తున్న పెళ్ళికూతురు తండ్రి లేచి ఓ గదివైపుగా నడ్చి-"అమ్మాయి మంజూ!" అని పిల్చారు. ఒకసారి తీసిన ఫోటోనే మరోకోణంనుంచి తీస్తున్న శేఖరం వులిక్కిపడి అటు తిరిగాడు. అప్పటికే ఆయన వంటనే కాఫీ వుప్మా పంపించమని చెప్పేసి తిరిగివచ్చి యథాస్థానంలో కూర్చున్నారు. బహుశా ఆగదికి లోపల ద్వారం వుందేమో! ఆ మంజులతా దేవి యెవరో యిటు మటుకు రాలేదు. శేఖర్ మళ్లా కెమెరా సరిచూసుకునే గొడవలో పడిపోయాడు.

"అన్యాయం! యింతకంటే అవమానం యింకోటిలేదు. యింత పరాభవానికి ప్రతీకారం చేయకుండా యెలా వూరుకునేది." భోజనాలయింతర్వాత అందరూ విడిదికి తిరిగివచ్చేసి పేకాటముందు కూర్చోబోతుండగా చంద్రం గుండెలు బాదుకున్నాడు.

ఇంతవరకూ బాగానే వుండి-ఇంతకు ముందే నింపాదిగా సలక్షణంగా భోంచేసిన వీళ్ళకి ఇంతలోనే యేమయింది అన్నట్లు చూచాడు సూర్యం

"యేమిట్రా? యేమయింది ఎవరయినా అమ్మాయి నువ్వడిగింది వడ్డించలేదా!" పేకముక్కలు కలుపుతూ అన్నాడు శేఖరం.

'అదికాదురా-ఇందాక నిజంగానే ఎంతవమానం జరిగింది! మేమంతా కాఫీలు టిఫిన్లు కావాలని కబురెట్టలా? అప్పుడు-'

"అప్పుడు యేమయింది? పంపించారుగా" అన్నాడు శేఖరం.

'పంపించార్లే మహాలావ్!" ప్రభాకరం చేతులు తిప్పాడు.

'యేమయింది! అసలు సంగతి చెప్పండి మరి' అన్నాడు శేఖరం తనే బృందానికి నాయకుడుగాబట్టి నిజంగా అలాటి అవమానం యేదయినా జరిగితే, తప్పకుండా ప్రతీకారం చేయాల్సిందే.

'యేముందిరా. అడిగిన అరగంటకే కాఫీ ఉప్మా పంపించారు. కాని కాఫీలో పంచదారలేదు. పైగా యేమిటో చప్పగా ఉంది. ఉప్మాలో ఉప్పులేదు. పైగా ఆ పట్టించుకొచ్చినవాళ్లలో ఒకమ్మాయి 'మర్చిపోయారేమో! అయినా నిజంగా ఆకలుంటే అసలు రుచెందుకూ' అని చెప్పింది. ఒళ్ళు మండిపోయిందంటే నమ్ము. పైగా 'పోన్లెండి. మళ్ళీ వంచివి చేయించుకొస్తాం" అంటూ వెళ్ళింది. మళ్లా అయిపులేదు. ఈలోగా భోంచేశాం.

"మర్చిపోయారేమోనిజంగానే" నవ్వుతూ అన్నాడు సూర్యం.

'చూడు, చూడు! అప్పుడే మూడుముళ్ళుపడి మూడుగంటలుకూడా కాలేదు. యెలా వెనక వేసుకొస్తున్నాడో!! వెంకట్రావు కన్నుగీటాడు.

అయితే వాళ్ళు తెస్తే వెర్రిమొహాల్లాగా మాకీకాఫీ బాగాలేదు. మళ్లా తెండి' అని వాళ్లని బతిమలాడుకున్నారన్నమాట. ఇంకా పైగా మళ్ళీ కన్పించలేదంటారేం. తెలివిగలవాళ్ళు వాళ్ళు."

"మరేం చెయ్యమంటావురా!" యేడుపు మొహంపెట్టాడు ప్రభాకరం. అసలు చెప్పకుండావుంటే బాగుండేదేమో అనుకుంటూ.

"యేడవనంటాను. ఆ మాత్రం తలతెగ్గొట్టా. కాఫీలో పంచదార వుప్మాలో వుప్పు రెండూ ఒక్కసారి యెందుకు మర్చిపోతారని ఆమాత్రం గ్రహించలేకపోయారన్నమాట- వాళ్లు కావాలని మర్చిపోయారని స్పష్టంగా కన్పిస్తుంటే. ఎప్పుడైతే నీకు అనుమానం తగిలిందో వెంటనే "అబ్బే! యెందుకండీ! యిప్పుడే భోజనాలకి లేవబోతున్నాం అనే సంగతి మాకు తెలియక కబురుపంపాం వద్దండీ! మీ వాళ్ళకే యెవరికయినా పెట్టండి' అంటే బాగుండేది' శేఖరం తెలివికి అంతా మెచ్చుకున్నారు. ఆ సమయంలో అతనే అక్కడుంటే యెంతో బాగుండేది అనుకున్నారంతా-

[మిగతా వచ్చేవారం]

# పెళ్ళి ప్రయాణం



యద్దనపూడి సులోచనారాణి

[గత వారం తరువాయి]

పసందయిన పేకాటలో మూడుగంటలు యిట్టే అయింది. పెళ్ళికొడుకు స్నేహితులు పేకాట చాలించి కబుర్లలో పడ్డారు. ఆడవాళ్ళు అప్పటికే మొహాలు కడిగి మళ్ళా ముస్తాబవుతున్నారు.

ఈ పెళ్ళికి శేఖరం యెలా వచ్చాడో, యేవిధంగా ఆఫీసరుకి మస్కా కొట్టాడో అందరికీ చెబుతున్నాడు ప్రభాకరం.

"అవిగో! ఫలహారాలొచ్చేశాయి," అన్నాడు చంద్రం.

"ఆగరా! వెధవగోడవా నువ్వూను. అవి మనకోసమేగా తెచ్చింది. మళ్ళీ పట్టుకుపోరులే" ఎవరో విసుక్కున్నారు.

చెప్పేది తన విషయం అవటంవల్ల అంతా మధ్య మధ్య నవ్వుతూ శేఖరంవైపు చూస్తున్నారు. ఇంత కథకి కథానాయకుణ్ణి నేనే గదా అని శేఖరం కాలర్ సవరించుకుని నిటారుగా కూర్చోబోయాడు. హఠాత్తుగా అతని దృష్టి అక్కడికి కొద్ది దూరంలో ఆడవాళ్ళ మధ్య ఒక స్తంభానానుకుని ప్రభాకరం చెప్పే కథనికన్నార్పకుండా వింటున్న ఓ అమ్మాయిమీద పడింది. అతని కళ్ళు చెదిరినట్లయింది. ఎవరూ ఆ అమ్మాయి ఇంకెవరూ మంజులతే! నిజమేనా! కళ్లు ఒకసారి గట్టిగా మూసుకుని మళ్ళా తెరిచి చూశాడు. ముచ్చటైన పదాల్తో ప్రభాకరం చెప్పేది వినసొంపుగా వుండటంవల్ల గాబోలు చాలమంది వింటున్నారు. శేఖరం మొహంలోకి నెత్తుటి ఆవిరి వచ్చింది. తను చూస్తున్నది కలో నిజమో అర్థం గావటం లేదు. అసలీ పెళ్ళికి తను వచ్చాడా యెక్కడయినా కూర్చుని కలగంటున్నాడా! అంతా అయోమయంగా అనిపించసాగింది.

ఆడపెళ్ళివారిలో పెద్ద పెద్ద కళ్ళుగల ఒక చక్కటి అమ్మాయి అనుకున్న సంభాని కంటుకుపోయి అప్పటాల్పకుండా తనవైపు చూస్తూ, చెవులు నిక్కబొడుచుకుని తను చెప్పేది వింటోందని గ్రహించిన ప్రభాకరం-యింకా పొంగిపోయి వున్నవి లేనివి కలిపి మరింత జోరుగా చెబుతున్నాడు. వెధవగొంతూ వీధూను! కాస్త సన్నదిగా నయినా చెప్పలేం! మైక్ లేకపోయినా మూడుమైళ్ళు విన్పిస్తుంది. ఇప్పుడు తను వస్తుంటే అంతా తనవైపు చూస్తారు. మంజులతకూడా చూస్తుంది. అప్పుడు తనెందుకు వచ్చాడో అర్థం చేసుకుంటుంది. పోనీ ఊరికే వుంటాడా అంటే వీడు లేనిపోని విషయాలు కూడా కలిపి చెబుతున్నాడే. శేఖరానికి చాపక్రింద పెద్ద పెద్ద ముళ్లున్నట్లు, చిన్న చిన్న జెర్రిపిల్లలు షర్టులోపలికి పాకుతున్నట్లు అనిపించింది. వెధవది చాపక్రింద నుంచి ప్రభాకరంగాడిని ఓ తేలయినా కుట్టే బాగుండు. ఇంకోటి కథకి అందరూ తనవేపు చూడటం కూడాను. నవ్వకపోతే బాగుండేగు. ఏమీ లేక ఇకిలించేశాడు శేఖరం.

"అదేమిట్రా. అలా ఒక్కసారి నీరసపడిపోయావు. ఒంట్లో బాగాలేదా"-హాల్లో ఒక మూల బెడ్డింగ్ పరుచుకుని కళ్ళమీద చేతులుంచుకుని పడుకున్న శేఖరాన్ని కదిలించి తట్టి అడిగాడు సూర్యం.

"విపరీతమైన తలపోటుగా వుందిరా!" కళ్ళ మీదనుంచి చేతులు తీయకుండానే జవాబిచ్చాడు శేఖరం.

"అదేమిటి? ఇందాకటి వరకూ బాగానే వున్నావుగా! డాక్టర్ని నన్నయినా పిలిపించమంటావా?" పక్కన కూర్చుంటూ అన్నాడు సూర్యం.

"ఆ! అయిందా! వెడ్డింగు పరిచావా! వద్దురా నాయినా అంటే వింటేనా. ప్రతి పనిలోనూ వీడే! పెళ్ళి పందిట్లో ఏ మూల చూసినా వీడే! అందరికళ్లూ వీడిమీదనే! రాను రాను-సూర్యం, నీ కోపం వస్తే వచ్చిందిగాని, ఆ అమ్మాయిల కళ్ళు వీడిని వదలటంలేదనుకో, అక్కడికీ-ఎందుకయినా మంచిదని, రెండు మూడుసార్లు తెలియనట్లు వీడికడ్డంగాకూడా నిలబడ్డాను. ఎవరోగాని పిడుగులాంటి పిల్ల! 'పౌర్ణమినాటి చంద్రుడికి అడ్డంగా వచ్చిన రాకాసిమబ్బులా ఈయనెవరూ మధ్య' అంది. ఆ అమ్మాయిని గుర్తించుకున్నావనుకో! వీడికి దిష్టేగా! ముహూర్తానికి దిష్టే"-శేఖరానికి మరో పక్క వచ్చి కూలబడ్డ చంద్రం శేఖరం చేతుల్ని ఆప్యాయంగా రాస్తూ అన్నాడు.

ఆ తర్వాత ముగ్గురు నలుగురు మిత్రులు దులుగూడ వచ్చి పరిస్థితి చూసి జ్వరంలేదని, ఇది దిష్టేనని తేల్చి ఆడపెళ్ళివారి దగ్గరనించి ఇంత ఉప్పు-మిరపకాయలు తీసేశారు.

"మధ్య ఈ వెధవగోల ఏమిటి? అవతల తొందరగా గస్తుంటే". శేఖరం అందర్నీ తిట్టాడు.

ఇవేం లేకపోయినా తప్పనిసరిగా, అందరి బలవంతంమీద ముఖ్యంగా శేఖరం పట్టుదలమీద సూర్యం ఊరేగింపుకు వెళ్ళాల్సివచ్చింది. మొత్తానికి అంతా ఊరేగింపుకు వెళ్ళిపోయారు. ఎవరో వంటవాళ్ళు, నౌకర్లు తప్ప అంతగా చూపుకోదగినవాళ్ళు ఎవరూ మిగిలిపోలేదు. ఆలోచనలతో శేఖరం కణతలు పగిలిపోతున్నాయి. సెలవు దొరకగానే రోటలో పారవేశావని పొంగిపోయాడు. పోనీ అలాగని వున్నాడా? స్వయంగా డబ్బా కట్టుకుని మోగిస్తూ అందరికీ చెప్పాడు. ఇది నాన్నమంతరావుగారు తెలుసుకుని యింతనుండి పడతాడు! పోనీ ఆయనొక్కడయినా అంత బాధలేదు. అంతగా అయితే, ఉద్యోగం తీసేస్తాడు అంతేగా! పాడు ఉద్యోగం. ఉద్యోగం కోసం గాదు. తనలాగా ఇక అక్కడ వుండడు. వెళ్ళి అక్కడ ఆ అవమానం అంతా సహించేకంటే పోస్టులో రాజీనామా పంపేయటం మంచిది. అదేలాగూ ఖాయమే కాని మంజులత! ఆవిడదగ్గర తను పెళ్ళిబహుమానం అంటూ సోప్ బాక్సుకూడా తీసుకున్నాడే! తీసుకున్నవాడు అన్ని బహుమానాలతో పాటు అదికూడా సూర్యంభార్యకు [illegible] ఇవ్వొచ్చుగా? మంజు యేమనుకుంటుంది! ఇందులో అసలు తన మాటమేదీ లేదని, అసలీమార్గం చూపించింది వాళ్లనాన్నగారే అని మంజుకెలా చెప్పటం? తనాఫీసరుగారమ్మాయి మంజు అని తెలుస్తే అందరిలో ఎంతయినా లోకువగా వుంటుంది! ప్రభాకరం కల్పించి చెప్పినదికూడా నిజమేనని, వాళ్ళనాన్నగార్ని అలా అంటున్నందుకు బాధపడుతుందేమో! అయినా బాధపడేందుకు యేముందిట్లేదుగా. ఆయన ము[illegible] కాస్త వ్యంగ్యంగా వ్యాఖ్యానించాడు. ఇప్పుడేం చెయ్యాలి! పోనీ మంజుని పిలిపించి వున్న విషయం చెప్తే! యేమంటుంది! అవును [illegible] అసలు కొంచెం కాఫీ కావాలని కబురు పంపితేసరి. వచ్చినమనిషి ద్వారా మంజు వుందో లేక, సూర్యం వాళ్ళతో బాటు ఊరేగింపుకి వెళ్లిందో తెలుస్తుంది. ఒకవేళ వుంటే ఇక్కడికి వస్తే సరి, లేకపోతే రానంటే తనే వెళ్ళొచ్చు. అయినా తనకి కాఫీకావాలని పిల్లవాడింటో




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామాంజనేయ స్టోర్సు ఎజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.

Ravi Inks




రవి ఇంక్సు
రేఖ బహుమతులతో అన్ని క్వాలిటీస్ పెన్నులకు ఉపయోగమైనవి.
సోల్ ఏజంట్లు
న్యూస్టార్ & కో; మద్రాసు-21.
పేపర్ కార్నర్ సుల్తాన్‌బజార్, హైదరాబాదు (A. P.)



నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము, నిశ్శక్తి, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు డబ్బీ రు. 1 8 0 పోస్టేజిరు 1-1-0
డి. పి. ఏ. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, సిరిపిపి (PO) నెల్లూరుజిల్లా,

మకరధ్వజం మాత్రలు
సేవించినచో మంచిబలం పుష్టి కలుగును. 1 సీసా రూ. 10/-లు వి. పి. రూ. 1-4-0. అడ్వాన్సు పంపవలెను.
డా॥ రత్నం సన్స్ మెడికల్‌హాల్
ములకపేట బిల్డింగ్స్ - హైదరాబాద్ - 2.

# ★ పెళ్ళిప్రయాణం ★

కబుగు పట్టుకోళ్ళేవారుమట్టుకు యేరి? తనే చూడవచ్చు. శేఖరం లేచి పెళ్లివారింటి వైపు నడక ప్రారంభించాడు.

ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. వరండా ముందున్న సన్నజాజి వాసనల్ని గుమ్మరిస్తోంది. గ్యాస్ లైట్లు అక్కడక్కడా ఉన్నాయి. చాలలైట్లు పెళ్లివాళ్లతో వూరేగింపుకు వెళ్లినట్లున్నాయి. వరండా మెట్లెక్కి హాలులోపలికి వచ్చాడు. అక్కడెవరూ లేరు. గోడదగ్గరగా ఉన్న కుర్చీలో కూర్చున్నాడు శేఖరం. పచ్చిమామిడాకుల వాసన మనసులో మధుర భావాల్ని రేపుతోంది. ఇల్లంతా పెళ్ళివాసనలో నిండివుంది. ఇంతలో అవెవరో పని మనిషిలాగుంది, జుట్టు ముడేసుకుంటూ వచ్చి శేఖరాన్ని చూసి ఆగిపోయింది.

"కొంచెం కాఫీ కావాలి. యింట్లో యెవరయినా వున్నారా?" మంజులతని గురించి అడిగే సాహసం లేకపోయింది శేఖరానికి. వచ్చినమనిషి కంగారుగా లోపలకు వెళ్ళిపోయింది. ఇంట్లో లోపలగా యెవరిదో కంఠం వినిపిస్తోంది. అదిమటుకు మంజులతది కాదు. శేఖరానికి నిశ్చయంగా తెలుసు.

"యెవరొచ్చింది. సరిగ్గా చెప్పవేం? యిప్పుడు కాఫీయేమిటి?" పిట చిటచిటలతో చేతిని తుడుచుకుంటూ హాల్లోకివచ్చింది. శేఖరం వెంటనే లేచి నిలబడ్డాడు. వచ్చింది మంజులత!

"ఆ! మీరా!" శేఖరాన్ని గుర్తించగానే వెనకడుగువేస్తూ ఆశ్చర్యంగా అంది!

"అవునండీ! నేనే! ఒక్కమాట చెప్పిపోదామని వచ్చాను. సూర్యానికి నాకు గల స్నేహం మీరు యెరుగుదురుగా! వాడికోసమే యింతఅబద్ధం ఆడవలసి వచ్చింది. అంతకు తప్ప నా కేదురుద్దేశం లేదు. రైలులో అంతసేపు ప్రయాణం చేశాంగాని, మీరెక్కడకు వెడుతున్నారో యెందుకు వెడుతున్నారో అడగలేదు. అడిగివుంటే యింతఅనర్థం జరిగేది కాదేమో! నన్ను క్షమించండి. ఇదుగో! మీసోప్‌బాక్సు!" గబగబా అంటూ, శేఖరం జేబులోనుంచి తీయబోయాడు. కొయ్యబారిపోయి వింటూన్న మంజు ఒక్కసారి తెప్పరిల్లినట్లుగా, "యేమిటి మీరనేది? అసలు మీరిక్కడకు యెందుకురావాలి? ఇప్పుడెవరయినా మీరు నాతోమాట్లాడటం వినిఅడిగితే నేనేం జవాబుచెప్పను! ఒంట్లో బాగాలేదని వంక పెట్టి ఒక్కరూవుండి చేసేపనియిదా! అదుగో మా బామ్మవస్తోంది. మీకు కాఫీపట్టుకొస్తాను" మరోమాటకి అవకాశం యివ్వకుండా గిరుక్కున వెనక్కు తిరిగింది. మంజు సాంతం లోపలకు పోకముందే బామ్మగారు యివతలకువచ్చారు. ఆవిడని చూడగానే శేఖరం చటుక్కున సోప్‌బాక్సు జేబులో పెట్టేసుకున్నాడు.

"యెవరే మంజూ!" ఆవిడకు దూరదృష్టి ఆనదులావుంది. శేఖరం కుర్చీలో కూర్చున్నాడు.

"పెళ్ళికొడుకు స్నేహితుడికి జ్వరం వచ్చిందని యిందాక బాబాయి చెప్పలా. వారు. తలనొప్పిగావుందట, కాఫీకావాలట" మంజు అంటూనే లోపలకు వెళ్ళిపోయింది. బామ్మగారు శేఖరం దగ్గరగా వచ్చారు. "యేంనాయనా! విడిదిలో ఒక్కడవే వున్నావా?"

"ఊ!...శేఖరం నీరసంగా మూలిగాడు. ఆతర్వాత మంజు రాలేదు. మరోమనిషి కిచ్చి కాఫీ పంపింది. పొద్దుట్నుంచి పెళ్ళిపందిట్లో మెరుపులా తిరిగింది. శేఖరమేనని తెలుసుకున్న బామ్మగారు కుతూహలంతో చాలవిషయాలు మాట్లాడింది.

పెళ్ళయిపోయింది. మూడు నిద్దర్లు అక్కడా యిక్కడా గూడ అయిపోయినాయి. పెళ్ళికి వచ్చిన బంధువులంతా వెళ్ళిపోయారు. దగ్గర దగ్గర పదహారు రోజుల పండగకూడా వెళ్ళబోతోంది. పెళ్ళయింతర్వాత ఒక్కక్షణంగూడ వుండనన్న శేఖరం మెదలకుండా వూరుకోవడం, యెప్పుడూ సరదాగా తిరుగుతూ తను నవ్వి యెదుటవాళ్లని నవ్విస్తూండే మనిషి పరధ్యాసగా యేదోవిధంగా వుండటం సూర్యానికి అనుమానం వేసింది.


ఒకరోజు మధ్యాహ్నం కాఫీలు తాగుతుండగా సూర్యం అడిగాడు:

"ఆఫీసుకు యెన్నిరోజులు శెలవుపెట్టావుగా?"

"యేం కష్టంగావుందా? అయితే చెప్పు. ఈ సాయంత్రమే వెళ్ళిపోతాను."

స్నేహితుడు అలవాటుచొప్పున నవ్వుతూ అంటున్నాడనుకుని తనుకూడ నవ్వుతూ తలెత్తిన సూర్యం తెల్లబోయాడు. శేఖరం తాగుతున్న కాఫీకప్పు సగంలోనే క్రింద పెట్టేశాడు. మొహం చాల సీరియస్‌గా వుంది. అదేమిటి? ఆ కళ్లు అలావున్నాయేం? సూర్యం లేచి శేఖరం పక్కకువచ్చి కూర్చున్నాడు.

"అదేమిట్రా! అలాఅంటావు. నువ్వుండటం నాకు కష్టం అవుతుందా? నువ్వేనా అనేది ఆమాట! యెన్నిరోజులు శెలవు పెట్టావో చెప్పమంటే అంత కోపం దేనికి? అయినా వూరికే వున్నావన్న మాటగాని, అదోలా వున్నావెందుకని? నిన్న రాత్రి






# పెళ్ళి ప్రయాణం

కృష్ణ దగ్గరికెందుకు వెళ్ళావుట?"

"అతని ఆఫీసులో యేవో ఖాళీలున్నాయంటే వెళ్ళాను?"

శేఖరం చెప్పేదేమిటో సూర్యానికి అర్థం గావటంలేదు. "యేమిట్రా నువ్వనేది?"

ఎంతో బలవంతంమీద లాలించగా, ప్రేమతో కోప్పడగా చివరకు శేఖరం జరిగిందంతా చెప్పాడు.

"దానికి నువ్వింత అనుమానపడటం దేనికి? మన చంద్రం వున్నాడుగా అతన్ని తీసుకు వెళ్ళు. కాదంటే నేనూ వస్తాను."

"లేదు. ఇంకెందుకు. రిజైన్ చేసి అప్పుడే వారంరోజులవుతోంది. ఈపాటికి యింకెవరికయినా యిచ్చేయటంకూడ జరిగిపోయివుంటుంది."

సూర్యం చేతుల్లో తలపట్టుకూర్చున్నాడు. అతనికేం చెయ్యాలో తోచటంలేదు చివరికి కోపంగా లేస్తూ "అసలు పెళ్ళికి రాకపోతేమటుకు యేమయింది? దీనికోసం బంగారంలాటి వుద్యోగం పోగొట్టుకున్నావా. పోనీ రిజైన్ చేసేముందు నాకు చెప్పావా? నేను చంద్రంతో యేదయినా మాట్లాడేవాణ్ణిగా! ఛీఛీ! మొదట్నుంచి నీతత్వమే అంత. యెవరయినా వింటే మళ్ళీ నన్ను తిట్టిపొయ్యేరూ. లే! లేచి బట్టలు వేసుకో."

"యెందుకు?" యెప్పుడూలేంది సూర్యం తనంటే కోపపడటం చూచి తెల్లబోతూ అడిగాడు శేఖర్.

"నన్ను తీసుకువెళ్ళి కృష్ణలో గిరాటు వేద్దుగాని—"

సూర్యం కోపంగా వెళ్ళిపోయాడు.

అలాగే కూర్చుండిపోయిన శేఖర్ దగ్గరకి సూర్యం మళ్ళీ తిరిగివచ్చాడు. "లేవరా! నాయనా! అయిగున్నర అయింది. బందరుకి యిప్పుడు రైలు వుంది. లేకపోతే బస్సులో పోదాం. వెళ్ళి చంద్రాన్ని అవసరమయితే కాళ్ళు పట్టుకుని వాళ్ళ పెదనాన్నగారికి వుత్తరం వ్రాయమందాం."

"నాకోసం నువ్వు..." శేఖరం మాట పూర్తి చెయ్యలేదు. మధ్యలోనే ఆపుచేస్తూ "యింక చెప్పినా నీ మాట ఒక్కటిగూడ వినను. పద. వెళ్ళి పది నిమిషాల్లో తయారైరా!"

"టెలిగ్రాం సార్!" వాకిట్లోనుంచి పోస్టుమన్ కేక విన్పించడంతో యిద్దరూ లేచి బైటకొచ్చారు.

"కె. శేఖర్ గారు యెవరండీ! కేరాఫ్ మీ అడ్రస్‌కు వచ్చింది."

"శేఖరు. యితనే—" సూర్యం టెలిగ్రాం

అందుకుని చించాడు. సూర్యం భుజాలమీదనుంచి శేఖరం చూస్తున్నాడు. అందులో యింగ్లీషులో యిలా వుంది. "నీ రాజీనామా అంగీకరించబడలేదు. వెంటనే బయలుదేరిరా!" అది హనుమంతరావుగారు స్వయంగా యిచ్చింది "యింకేంరా!" సూర్యం వికసించిన మొహంతో శేఖరం మొహంలోకి చూచాడు.

"లేదురా! వుహూ! నేనసలు అక్కడికి వెళ్ళదల్చుకోలేదు. ఆయనకసలు విషయం తెలిసవుండదు. బహుశా మంజు యింకా బందరులోనే వుందేమో!" ముడుచుకున్న మొహంతో దూరంగా వెళ్ళిపోయాడు శేఖర్.

"నీకసలు మతి సరిగ్గా వుందా పద— ముందు డాక్టరుగారి దగ్గరకు వెళ్దాం." కాగితాన్ని మడిచి కవరులో పెట్టేస్తూ అన్నాడు సూర్యం.

"నీ దయవల్ల యిప్పటివరకూ సరిగానే వుంది, ఇకముందేమో చెప్పలేను గాని." మరో సమయంలో అయితే సూర్యం శేఖరం అంత చక్కటి చిరునవ్వు నవ్వినందుకు ఆనందంతో అభినందించేవాడే! ప్రస్తుతం అతనికి శేఖరం ప్రవర్తన తల్లో గంటలు పెట్టోంది.

"యేమండోయ్, బావగారు! నాకిట్లోనే ధర్శనం యిచ్చారు. అయితే వచ్చిన పని శుభాంతమే ననుకోవచ్చా?" ప్రసాదు నవ్వుతూ వరండా మెట్లెక్కి వస్తున్నాడు. స్నేహితులిద్దరూ తెల్లబోయారు.

"యేవిటే విశేషం?" ప్రసాద్ అకారణంగా యెందుకు నవ్వాడో అర్థంగాక తెల్లబోతూ అడిగాడు సూర్యం

"ముందు లోపలకు వచ్చి కొంచెం మంచినీళ్ళు తాగనీ ఇదివరకులా ఒక్క స్నేహితుడే గాదు. బావమరిది కూడాను' శేఖరం నవ్వుతూ అన్నాడు.

లోపలికివచ్చి కూర్చున్న తర్వాత "మా పెదనాన్నగారి దగ్గర్నుంచి వుత్తరం వచ్చిందండీ! వుదయమే వదామనుకుంటే తీరబడికాలేదు." జేబులోనుంచి వుత్తరం తీసియిస్తూ అన్నాడు ప్రసాదు. వుత్తరం అందుకున్న సూర్యం ఒకసారి శేఖర్ మొహంలోకి చూచి చదువుకోవటం మొదలు పెట్టాడు. అసలు ప్రసాదు పెదనాన్నవరో తనకు తెలీనట్లు మొహంపెట్టి అదేదో వాళ్ళ వ్యవహారంగా శేఖర్ గోడకున్న ఫోటోలకేసి చూడసాగాడు.

"ఊ! మొత్తానికి మా వాడు యీ పెళ్లి ప్రయాణంలో చక్కనితొక్కి. బయలుదేరాడన్నమాట." వుత్తరాన్ని శేఖర్ కిస్తూ నవ్వుతూ అన్నాడు సూర్యం. తన కివ్వబడిన వుత్తరాన్ని యాంత్రికంగా చదువుతున్నాడు శేఖర్. చదువుతూంటే క్రమంగా అతని మొహంలో భావాలు మారడం మొదలు పెట్టాయి.

"చిరంజీవి ప్రసాదుకి."

నువ్వు వ్రాసినవుత్తరం చి॥ సౌ॥ మంజు వ్రాసినవుత్తరం రెండూ అందినాయి. శేఖరం పెళ్లిప్రయాణంలో యింత గొడవ వుందని నాకు తెలీదు. మొన్న అతని దగ్గరనుంచి హఠాత్తుగా రాజీనామా వస్తే ఆశ్చర్యపోయాను. యెంత ఆలోచించినా కారణం తెలియలేదు. మంజు వుత్తరం చూశాక గాని అసలువిషయం పూర్తిగా అర్థంగాలేదు. పోనీ పొరపాటున నేను యేదో అన్నాననుకో! దాన్నతను సర్ది వేయగూడదూ! అయినా అంతా మన మంచికే నన్నట్టు ఆ నాడు నేనీ పొరపాటు చేయకపోతే శేఖర్ యీ నాటకం ఆడేవాడు కాదు. ఇంతకీ అన్నింటికంటే నేను ఆనందిస్తున్న విషయం. శేఖర్ పట్ల అమ్మాయికిగల అభిమానం! వుత్తరం జాగ్రత్తగా వుంచాను. నువ్వొచ్చినప్పుడు చూపిస్తాను. అమ్మ యేమంటోంది! శేఖరానికీ మంజుకీ యీడు జోడూ బాగుందంటుందా? ఇది నీ సలహాయే అనుకుంటాను. ఏమిటవ, యీ మధ్య చెల్లెళ్ళిద్దరికీ పెళ్లి చేసెయ్యాలని కంకణం కట్టుకున్నావేమిటి? కుర్రాడు నాకు బాగానే తెలుసు. అన్ని విషయాలు నువ్వు తెలుసుకుని అమ్మకిచెప్పి మీరంతా బాగుంది అంటే నా అభ్యంతరం యేం లేదు. మంజు అక్కడే వుందిగదా! బహుశా అడగక్కర్లే దనుకుంటాను. ఈ రోజే శేఖరంపేర వచ్చెయ్యమని టెలిగ్రాం యిస్తున్నాను. ఎందుకయినా మంచిది అతను అక్కడుండగానే ఒకసారి వెళ్ళి సూర్యం సమక్షంలో అన్నీ మాట్లాడితే బాగుంటుందేమో! మంజు వచ్చేప్పుడు అమ్మనుకూడా పంపు మీ అమ్మ ప్రకాశం బాబాయిగారింట్లో అందరూ క్షేమంగా వున్నారని తలుస్తాను. సాధ్యమైనంత త్వరలో మంజుని పంపు. నాకిక్కడేం తోచటంలేదు. ఇదంతా జరగటానికి నా పరధ్యాస కారణం గాబట్టి శేఖరాన్ని క్షమిస్తున్నానని వెంటనే బయలుదేరి రమ్మనమన్నానని చెప్పు.

ఇట్లు,
ఆశీర్వచనములతో
హనుమంతరావు.

* * *

"అదేమిటోయ్! మొన్న నేగా పెళ్ళంటూ వెళ్లావు? మళ్ళీ పెళ్ళి అంటావేమిటి?" తన పెళ్లి శుభలేఖ లిస్తున్న శేఖర్ వంక ఆశ్చర్యంగా చూసారు తోటి గుమాస్తాలు శేఖర్ చిరునవ్వు నవ్వి వూరుకున్నాడు.

"మన హనుమంతరావుగారమ్మాయి మంజులతేటగదూ!" యెవరో అన్నారు.

"అయితే మాకు పప్పన్నం వుందన్నమాట. ఈసారి బహుమానాలు తీసుకుని మరీవస్తాం లేవోయ్ శేఖర్!" అన్నారు మాటకారి నవ్వుతూ.

"యేం ఈసారి అనుమానం లేదా నీకు?" అన్నాడు మాటకారి మాటలన్నీ యెప్పుడూ ఖండించే ఒక వ్యతిరేకవాది.

"ఛీఛీ! అపశకునం మాటలు." విసుక్కున్నాడు శేఖరం

"ఓహో! స్వంతం పెళ్ళికదూ!" యెవరో దీర్ఘం తీశారు

* * *

చంద్రుడు వెన్నెల పిండారబోసినట్లుగా వుంది. దొడ్లో వున్న కొబ్బరి ఆకులు వెన్నెల్లో మిలమిలలాడుతున్నాయి. హనుమంతరావుగారింట్లో పైభాగంలో వున్న వరండాలో స్తంభాన్నానుకుని మంజులత నిలబడి వుంది. పాలనురుగులాటి చీర వెన్నెలతో పోటీపడ్తోంది. తలలోవున్న సన్నజాజులు నిండుగా నవ్వుతున్నాయి. చందమామకేసి తదేకంగా చూస్తున్న కౌతుక కళ్ళు మాత్రం యెవరికోసమో నిరీక్షిస్తున్నట్టున్నాయి. మంజులత కింక క్షణం యుగంలావుంది. అలాంటి యుగాలు పది గడిచిన తర్వాత శేఖరం పైకి వచ్చాడు. అతని పాదాల చప్పుడు అల్లంత దూరాన్నే పసిగట్టిన మంజులత గబగబా వెళ్ళి పిట్టగోడ కొచివరగా నిలబడింది.

"మంజూ!" బలంగల రెండు చేతులు మృదువుగా తల్లో సన్నజాజుల్ని గుంపుతున్నట్లు గ్రహించిన మంజు విననట్లు, తనసలు యీలోకంలో లేనట్లు వూరుకుంది.

"మంజూ! నిజంగా ఆనాడు నేను నిలవు

---

మాను: ఏరా చలం - మీ ఆవిడ చాలా నిమ్మళమైనది సుమా నీవు సినిమాలు తెగ చూస్తుంటే ఇబ్బందిగా ఉందని, మాన్పించిందటగా?

చలం: నెమ్మదని నెమ్మదిగా అంటావేం మానయ్యా- ఇద్దరం సినిమాలు చూస్తుంటే కొంప గుల్లవుతుందని నన్ను మాన్పించింది-నిజం.

యు-డి-కొలోన్ మరియు
యు-డి-కొలోన్ సోప్
టాటావారిచే తయారు చేయబడినది




## సరియైన సహవాసి

టాటావారి యు డి కొలోన్. స్త్రీ పురుషులు ఉభయులకూ పరిశుభ్ర పరచుటలో దివ్యమైనది దాని మనోల్లాసకరమైన చల్లదనము మిమ్ములను హాయిగానుంచును.

టాటావారి యు డి కొలోన్ సోప్ — దాని గుణమునకు తగిన పరిమళముగలది.

దాని తాజాదనము చెడకుండా నిలవుండుటకై ప్రత్యేక బంగారు రేకు కాగితపు రేపర్‌లో ప్యాక్ చేయబడినది.

**ఇవి టాటా ఉత్పత్తులు-కనుక ఇవి మంచివని మీకు తెలియును**


# పెళ్లి ప్రయాణం

అడగటానికి వచ్చినప్పుడు నువ్వు ఆ గదిలో వుండకపోతే నేనసలు అలా తడబడేవాడిని గాదేమో! ఆ తడబాటులోనే నన్ను నా అదృష్టదేవత వరిస్తోందని నాకేం తెలుసు—" కన్నార్పకుండా చందమామని తిలకిస్తున్న మంజు కనీసం 'ఊ' అని అయినా అనలేదు.

"మన ప్రయాణం యెంత సరదాగా గడిచింది. అది సరేగాని, ఆ రోజు అంటే—పెళ్లి రోజున నేను కాఫీకని నీదగ్గరకు వచ్చానే అప్పుడలా కోప్పడ్డావేం? అప్పుడెంత బావున్నావు యేదీ యిటు చూడవేం?"

భుజంమీదపడ్డ చేతిని లాగేసింది మంజు.

"ఓ! కోపం వచ్చిందా యేమిటి? ఆలస్యమైనందుకేనా! మరేం చెయ్యను చెప్పు. క్రింద సూర్యం, చంద్రం వదలేరు. వాళ్ళు రేపు వెళ్ళిపోతున్నారుగదా! నిజంగానే సూర్యానికి వాడి భార్యకి నేను యెంత కృతజ్ఞుణ్ణో! లేవగానే ఆదంపతులకి చేయెత్తి నమస్కారం చేయవచ్చు. అదేమిటి నేనింతగా మాట్లాడుతుంటే, ఒక్క మాట గూడ మాట్లాడటంలేదు. మూగనోం యేమయినా పట్టలేదు కదా!' మంజుని బలవంతంగా తన వైపుకు తిప్పుకుంటూ అన్నాడు శేఖర్. మంజు అప్పటికీ మాట్లాడలేదు. కొంచెం సేపు ఆలోచించిన శేఖరం ప్రేమగా మంజు జుట్టుని సవరిస్తూ,

"ఆ! ఒక్క సంగతి చెప్పటం మర్చిపోయాను. నేను సూర్యం పెళ్లికి వెడ్తుంటే ట్రెయిన్‌లో ఒకమ్మాయి కలిసింది. తీరా నేను బెజవాడలో దిగేయబోతుంటే ఆ అమ్మాయి నన్నాపి చటుక్కున పెట్టెలోంచి ఒక వెండి సోప్ బాక్సు తీసియిస్తూ..."

"ఆపెయ్యండి—యింక ఆపైన మాట్లాడితే ఒట్టే—" తన చేత్తో శేఖర్ నోటిని గట్టిగా మూసేస్తూ గబుక్కున అంది మంజు.

ఆ రాత్రి పడుకోబోతూ మంజు డైరీలో యిలా వ్రాసుకుంది. 'తెల్లటి బట్టల్తో, మెడ చుట్టూ నల్లటి మఫ్లర్‌తో, చెదరిన జుట్టుతో అలసిన మొహంతో అందంగా నాలో చిత్రించుకుపోయిన వ్యక్తి అనుకోకుండా యిలా హఠాత్తుగా వచ్చి నా హృదయ కవాటం తెరిచి అందులో కూర్చోగలడని అనుకోలేదు. జీవితంలో యింత కంటె ఆనందించవలసింది యేముంది!' మెత్తటి సిల్కు లాల్చీ లోంచి అందంగా కనిపిస్తున్న కంపుల్లో పక్కకు తిరిగి పడుకున్న శేఖరాన్ని చూచి తృప్తిగా నిట్టూర్చింది మంజులత. ★